SET - I

VI-01T(A)

# సంగ్రహణాత్మక మదింపు - 2 - 2016-2017

## ప్రథమ భాష - తెలుగు

## సమాధాన సరళి

## పార్ట్ - ఎ & బి

తరగతి : 6 మార్కులు : 80

## పార్ట్ - ఎ

**I అవగాహన - ప్రతిస్పందన :** **(24 మార్కులు)**

**1. పద్యపూరణ, భావం** **1×8 = 8**

తనువును విరిగిన యలుగుల
ననువున బుచ్చంగవచ్చు నతి నిష్ఠురతన్
మనమున నాటిన మాటలు
వినుమెన్నియుపాయములనువెడలునె యధిపా!

**భావం:** శరీరంలోకి దిగిన బాణాలను అతి కష్టం మీద బయటకు తీయవచ్చు. బాణం చేసిన గాయాలను మాన్పవచ్చు. కానీ ఇతరులకు కష్టాన్ని కలిగించేటట్లు మాట్లాడిన మాటలను తొలగించడం ఎన్ని ఉపాయాల చేత కూడా సాధ్యంకాదు.

**(లేదా)**

అంతరంగమందు నపరాధములు చేసి
మంచిదాని వలెను మనుజుడుండు
ఇతరులెరుగకున్న యీశ్వరుడెరుగడా
విశ్వదాభిరామ వినురవేమ!

**భావం:** చెయ్యాల్సిన తప్పులన్నీ చేసి, మంచివాడిలా నటిస్తే సరిపోతుందా? అలాంటివాడి తప్పులు ఎదుటి వారికి తెలియకపోవచ్చు. కానీ దేవుడికి తప్పకుండా తెలుస్తాయి.

**అపరిచిత పద్య ప్రశ్నలకు సమాధానాలు**

2. శ్రద్ధగా చదువుకోవడం విద్యార్థుల మొదటి కర్తవ్యం.
3. సమాజసేవ చేయాలని అనిపించడమే సామాజిక స్పృహ.
4. పూనుకొని జనులకు ఏదైనా ఒక మేలు చేసి చూపాలి అని గురజాడ వారు చెప్పినారు.

5. చిన్నారీ, రాధ ఎవరికి సాయం చేశారు?

(ఇటువంటి అర్థవంతమైన ప్రశ్న రాస్తే మార్కులు ఇవ్వవచ్చును)

**అపరిచిత గద్య ప్రశ్నలకు సమాధానాలు**

6. గురుగోవిందసింగ్ ధ్యానం చేస్తున్నారు.
7. ఒక శిష్యుడు, గురుగోవిందసింగ్‌కు కానుకగా రత్నకంకణాలు ఇచ్చారు.
8. భారతీయ సంస్కృతి త్యాగమయ సంస్కృతి. భోగమయముకాదు.
9. మన దేశంలో ఎటువంటి జీవనాన్ని సర్వశ్రేష్ఠమైనదిగా భావిస్తాము?

(ఇటువంటి అర్థవంతమైన ప్రశ్నరాస్తే మార్కులు ఇవ్వవచ్చును)

**పరిచిత గేయం - ప్రశ్నలు సమాధానాలు**

10. అప్పు తీర్చివేస్తే మనిషికి హాయికలుగుతుంది.
11. మూర్ఖుడు హితము వినడు.
12. కూరుచుండిన కొమ్మను నరుక్కునే వాడిని వాజమ్మ (మూర్ఖుడు) అంటారు.
13. మెడలో రాయి వంటిది ఏది?

(ఇటువంటి అర్థవంతమైన ప్రశ్నరాస్తే మార్కులు ఇవ్వవచ్చును)

**అపరిచిత పద్యం - ప్రశ్నలు సమాధానాలు**

14. తేలుకు తోకలో విషం ఉంటుంది.
15. ఖలునికి శరీరమంతా విషం ఉంటుంది.
16. పాముకి తలలోనూ, తేలుకు తోకలోనూ విషం ఉంటుంది. దుష్టునికి నిలువెల్లా విషం ఉంటుందని గ్రహించాను.
17. పాముకు విషం ఎక్కడ ఉంటుంది.

(ఇటువంటి అర్థవంతమైన ప్రశ్నరాస్తే మార్కులు ఇవ్వవచ్చును)

**II వ్యక్తీకరణ -సృజనాత్మకత : (36 మార్కులు)**

18. స్నేహబంధం పాఠంలో కాకి, ఎలుక, తాబేలు, లేడి స్నేహంగా ఉండేవి. కష్టాల్లో ఒకదాని కొకటి సహాయం చేసుకొనేవి.
19. స్వాతంత్రపు జెండా గేయాన్ని దేవులపల్లి కృష్ణశాస్త్రి రచించారు. కాలం 19వ శతాబ్దం. రచనలు కృష్ణపక్షం, ఊర్వశి. బిరుదులు: కళాప్రపూర్ణ, పద్మభూషణ్

20. మ్రోగిన గంటలు గేయం ద్వారా నేను గ్రహించిన విషయాలు

- కొండపైన గుడి, గుడి ముందర గోపురం, ఆగుడి గంటలు వాటంతట అవే మ్రోగడం.
- దేవుడిపై ఉండే దయను గంటలు చెబుతాయి. ప్రజలలోని మంచి నడవడిక, కరుణ, దయ, జాలి మొదలగు వాటికి గంటలు మ్రోగుతాయి.
- నేటి ప్రజలలో సమత, మమత అంతరించిపోవడం ఓర్వలేనితనం, అసూయ పెరిగిపోవడం వలన మలినమైన బుద్ధులు పెరిగిపోయాయి.
- ధనవంతులు డబ్బు సంచులు తెచ్చి దేవుడికి లంచంగా ఇచ్చి కోర్కెలు తీర్చమని మొక్కడం.
- ముసలి అవ్వ కాలుజారి గోతిలో పడిపోతే ధనవంతులు ఎవరూ అవ్వను పట్టించుకోలేదు.
- ఇద్దరు పిల్లలు అది గమనించి అవ్వను లేపి దుమ్ము, ధూళి దులిపి అవ్వకు కట్టుగట్టి చల్లని నీరు తాగించడం.
- అవ్వ కళ్ళు ఆనందభాష్పాలను రాల్చాయి. గుడి గంటలు వాటంతట అవే మ్రోగుతాయి.

(లేదా)

- ఆశలు ఉండడం మానవులకు సహజం.
- మనిషి ఆశాజీవి, ఆశలేకపోతే మనిషి జీవించలేడు.
- జీవితం మీద విరక్తి కలుగుతుంది. కాని ఆశలు ఎక్కువై దురాశగా మారినప్పుడు అశాంతి కలుగుతుంది. మానసిక విచారం కలుగుతుంది.
- ఎందుకనగా మనిషి ఆశలు ఎక్కువైనప్పుడు తనకు తెలియకుండానే ఎన్నోతప్పులు చేస్తాడు. తప్పులు చేసినప్పుడు మనకు తెలియకుండానే ఎన్నో చెడ్డ పరిణామాలు సంభవిస్తాయి. పరిణామం చెడ్డదైనప్పుడు ఫలితం కూడా చెడ్డగా ఉంటుంది. దీనికి ఉదాహరణగా ఎన్నో కథలు కూడా ఉన్నాయి.
- ఆశలు దురాశగా మారకుండా హద్దులు లేని ఆలోచనలు కలుగకుండా నియంత్రించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.
- నియంత్రించుకున్నట్లయితే తనంతట తాను అభివృద్ధి చెందుతాడు. నియంత్రించు కోలేకపోతే తనకు తానే చెడిపోతాడు. అశాంతి కలుగుతుంది.

21. లింగమ్మలాగే నేను కూడా ఒక మంచి పని చేశాను. అది ఏమిటంటే ఒక రోజు పాఠశాలకు వెళుతుండగా ఒక గుడ్డివాడు రోడ్డు పక్కన నిలబడి ఉన్నాడు. అతడు అక్కడికి దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళాలంటే రణగొణ ధ్వనుల మధ్య రోడ్డు దాటడానికి ఇబ్బంది పడుతున్నాడు.

నేను వెంటనే ఆ గుడ్డి తాత చేయి పట్టుకొని రోడ్డు దాటించి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్ళాను. డాక్టరు గారు తాతగారిని పరిశీలించి మందులు ఇచ్చాడు. నన్ను మెచ్చుకొని తాతకు సాయం చేసినందుకు అభినందించి పెద్ద చాక్లెట్‌ను బహుమతిగా ఇచ్చాడు. నాకు ఎంతో సంతోషం కలిగింది.

పాఠశాలకు లేటుగా వెళ్ళినందుకు మా టీచరుగారు నన్ను కొట్టింది. కాని నాకు చాలా ఆనందం కలిగింది. (ఇటువంటి అర్థవంతమైన సంఘటనను విద్యార్థి రాసినట్లయితే మార్కులు ఇవ్వవచ్చును).

(లేదా)

- ప్రత్యేక అవసరాలుగల పిల్లల్లో ప్రత్యేక సామర్థ్యాలు ఉంటాయి అని చక్కగా నిరూపితమయినది.
- సాధారణంగా ప్రత్యేక అవసరాలున్న పిల్లలు నిరాశనిస్పృహలకు లోనై స్తబ్దమైన జీవితాన్ని గడపడానికి అలవాటుపడతారు.
- వాళ్ళలో కొందరు కొంత ప్రోత్సాహం లభించినట్లయితే సాధారణ పిల్లల కంటే ప్రతిభా శీలురుగా గుర్తింపు పొందుతారు.
- హెలెన్ భయంకరమైన వ్యాధి వల్ల శ్రవణశక్తినీ, భాష శక్తినీ పోగొట్టుకుంది. ఆమె బధిరుల పాఠశాలలో చేరడం అనేది ఒక మలుపు (మార్పు).
- హెలెన్ సమస్యను ఒక చక్కని పరిష్కారం ఆమెకు బొమ్మ రూపంలో దొరికింది.
- సలీవన్ అనే ఉపాధ్యాయుని బొమ్మపేరును హెలెన్ చేతిమీద రాయడం వల్ల ఆ విషయం హెలెన్‌కు నచ్చి రాయడం అనేది నేర్చుకుంది.
- నోటి నుండి కొన్ని శబ్దాలు రావడం వల్ల వాటిని ఉపాధ్యాయురాలు సవరించడం వల్ల బ్రెయిలీ లిపిని నేర్వగలిగింది.
- అప్పటి నుండి పాఠశాలలో, కళాశాలలో ఎప్పుడూ ప్రథమ స్థానంలో నిలిచేది.
- ప్రత్యేక అవసరాలున్న పిల్లలను కలిసి వాళ్ళలో ఆత్మవిశ్వాసం నింపింది.

**22. ఎత్తుకు పై ఎత్తు కథ**

మగధదేశంలో విధాత్తుడు అనే గుఱ్ఱాల వ్యాపారి ఉండేవాడు. అతనికి ఇద్దరు కొడుకులు. వారిపేర్లు సందీపుడు, భూపతివర్మ. భూపతివర్మను వ్యాపార నిమిత్తం వైశాలికి పంపాడు. వైశాలిలో పడమర వైపు వెళ్ళవద్దని తండ్రి చెప్పాడు. కాని భూపతివర్మ

అనాలోచితంగా పడమర వైపే వెళ్ళాడు. అక్కడ ఒక ఊరిలో ఒక వ్యక్తి తన కప్ప చనిపోవడానికి భూపతివర్మ గుఱ్ఱం కారణమని గొడవచేశాడు. కాబట్టి ఒక గుఱ్ఱాన్ని తీసేసుకున్నాడు. అంతేగాక 20 సంవత్సరాల క్రితం భూపతివర్మ తండ్రివలన తన కన్ను పోయింది కనుక మరో గుఱ్ఱాన్ని కూడా ఇచ్చేయమని ఒంటి కన్ను మనిషి గొడవపెట్టాడు. గుఱ్ఱాలు పోయిన భూపతివర్మ ఏడుస్తున్నాడు. అంతలో సందీపుడు వచ్చాడు. రాజువద్దకు తీసుకొని వెళ్ళాడు. ఒంటి కన్ను వాణ్ణి, ముసలివాణ్ణి రాజు పిలిపించాడు. తన తలపాగాలో నఉండి భూపతివర్మ బతికి ఉన్న కప్పను బయటకు తీశాడు. కొండమీది నుంచి దూకి తన పెంపుడు కప్పను కూడా ముసలివాణ్ణి చంపేయమన్నాడు. ముసలివాడు మాట్లాడకుండా గుఱ్ఱాన్ని ఇచ్చేశాడు. ఒంటికంటి వాడితో మిగిలిన కన్ను కూడా ఇస్తే, రెండు కళ్ళు తిరిగి ఇచ్చేస్తానని భూపతివర్మ చెప్పాడు. రాజు సమర్థించాడు. మారు మాట్లాడకుండా ఒంటికంటివాడు గుఱ్ఱాన్ని ఇచ్చేశాడు. తనను కాపాడిన సందీపుడు తన అన్న అని తెలుసుకొన్నాడు. ఇద్దరు ఇంటికి క్షేమంగా వెళ్ళారు.

(లేదా)

**మాకిష్టమైన పండుగ లేదా జాతర**

**పండుగ**

- ప్రాముఖ్యత
- ఎప్పుడు జరుపుకుంటారు.
- ఎందుకు జరుపుకుంటారు.
- విశేషాలు
- జరుపుకునే పద్ధతి మొదలగునవి.

**జాతర**

- ఏ ప్రాంతంలో జరుపుకుంటారు.
- ఎందుకు జరుపుకుంటారు.
- ఎప్పుడు జరుపుకుంటారు
- విశేషాలు
- ఏమేమి ఉంటాయి మొదలగునవి.

23. **సూక్తులు**

- చెడ్డవాడి స్నేహం గుండెలో గుచ్చుకున్న ఈటె వంటిది.

- తాటిచెట్టు క్రింద నిలబడి పాలు తాగడం.
- తనకు మాలిన ధర్మం చేయకూడదు.
- చెడ్డవాడితో స్నేహాన్ని డబ్బిచ్చి వదిలించుకోవాలి. మంచివాడితో స్నేహాన్ని డబ్బిచ్చి కొనుక్కోవాలి.

(లేదా)

**మిత్రునికి లేఖ**

- ఊరిపేరు, తేది – 1 మార్కు
- సంబోధన – 1 మార్కు
- విషయము – 4 మార్కు
- ముగింపు – 1 మార్కు
- చిరునామా – 1 మార్కు

## పార్ట్ - బి

**III భాషాంశాలు**

**(20×1= 20 మార్కులు)**

24. భూమి (బి)
25. ఎముక (డి)
26. సుఖాలు (సి)
27. చెడు (ఎ)
28. పాఠశాల, విద్యాలయం (ఎ)
29. నీరు, జలం (సి)
30. పక్కి (డి)
31. ఆస (డి)
32. విశేషణం (సి)
33. జ, ఞ, ణ, న, మ (బి)
34. సరళములు (డి)
35. మహా + ఆత్ముడు (సి)
36. సవర్ణదీర్ఘసంధి (డి)
37. సమాసం (ఎ)
38. పంచమీ (డి)
39. చతుర్థీ (బి)
40. షష్టీ (డి)
41. సంయుక్తవాక్యం (ఎ)

42.,43. : అర్థవంతమైన వాక్యాలతో పదప్రయోగం చేస్తే మార్కులు ఇవ్వవచ్చును.